గుర్రంపోడులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

● శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

గుర్రంపోడ్, మార్చి 4: చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఏర్పడుతుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన గౌతమ్ మోడల్ స్కూల్ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడారు. నాణ్యమైన విద్యనందిస్తున్న పాఠశాల యజమాన్యాన్ని మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, నాయకులు కుప్పరాములు, తగుళ్ల సర్వ య్య, వెంకటేశ్వరరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, చిన్న సత్తయ్య, సిబ్బంది పాల్గొన్నారు .

ఆలయాల అభివృద్ధికి పాలకమండళ్లు కృషి చేయాలి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ ఆర్

ఆలయ కమిటీ ఎన్నికలో పాల్గొన్న బత్తుల

దామరచర్ల, మార్చి 4: ఆలయాల అభివృద్ధికి పాలకమండళ్లు కృషిచేయాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని వాడపల్లి లక్ష్మీ నర్సింహాస్వామి ఆలయ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్త కమిటీతో ప్రమాణస్వీకారం చేయించిన తర్వాత ఆయన మాట్లాడారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈనెల 8న జరిగే శివరాత్రి పర్వదినం సందర్భంగా వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయంతో పాటుగా నియోజకవర్గంలోని శివక్షేత్రాల్లో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు, వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా పొదిల శ్రీనివాస్, ధర్మకర్తలుగా అరుణ, దుర్గారావు, చిట్టిపోలు వెంకట నర్సయ్య, కాతోజు శ్రీధర్, మాగంటి గురుమూర్తి, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా అర్చకుడు నూగూరి రామానుజాచార్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయకమిటీ చైర్మ సిద్ధయ్య, ఎల్‌వీఎస్, సుబ్బయ్య, చెన్నయ్య, నాగూనాయక్, వీరయ్య పాల్గొన్నారు.

పేరూరు స్వయంభూ సోమేశ్వర ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

పేరూరు శివాలయంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు, పాల్గొన్న జానారెడ్డి

హాలియా, మార్చి 4 : అనుముల మండలం పేరూరు స్వయంభూ సోమేశ్వర ఆలయ కమిటీ పాలక మండలి చైర్మన్‌గా రిక్కల కొండారెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో 6 మంది ధర్మకర్తలు ఆలయ ఈఓ వెంకటనారాయణ సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాలకవర్గం ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, ధర్మకర్తలను జానారెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుమతీపురుషోత్తం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సత్యనారాయణను సన్మానిస్తున్న చిన్ననాటి మిత్రులు

సినీ దర్శకుడికి సన్మానం

చిట్యాల, మార్చి 4 : రజాకార్ సినిమా దర్శకుడు యాట సత్యనారాయణను చిట్యాలకు చెందిన ఆయన చిన్ననాటి మిత్రులు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సన్మానించారు. తెలంగాణ వీర గాథను సినిమా రూపంలో ప్రజలకు అందిస్తున్నందుకు సత్యనారాయణను అభినందించారు. కార్యక్రమంలో పాలిశెట్టి రాజు, దౌలతాబాదు వాసుదేవశర్మ, జడల చినమల్లయ్య, జెల్లా రమేశ్, ప్రవీణా, లత, శ్రీదేవి, శోభ, విజయసారథి, రాధ, లక్ష్మి, మల్లేశ్, రాధాకృష్ణ, జంగయ్య, రమేశ్, అమరేందర్, సారథి, కృష్ణ, వెంకటేశ్, ఆనంద్, వెంకన్న ఉన్నారు.

పోలీస్ శాఖ సేవలను ప్రజలకు చేరువ చేయాలి

● అదనపు ఎస్పీ రాములు నాయక్

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ

నీలగిరి, మార్చి 4 : పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అదనపు ఎస్పీ రాములు నాయక్ అన్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం తన ఛాంబర్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. సుమారు 35 ఫిర్యాదులు రాగా పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. జిల్లాలో చాలా ప్రాంతాల నుంచి భూసమస్యలపై ఫిర్యాదుల వస్తున్నాయని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
★I, VANAM VASANTHA, D/o. Vanam Narsimha, R/o. Padmashali Colony, Near Maisamma Temple, Ramannapet (V), Yadadri Bhonagiri Dist., have Changed My Name to TIRUMALA LAVANYA, W/o. Tirumala Venkatagiri for all purpose.
NT-328067

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి

● ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

త్రిపురారం: ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

త్రిపురారం, మార్చి 4: పార్టీలకుతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధించివచ్చని ఎమ్మెల్యే ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో అదనంగా ఏర్పాటు చేసిన 5ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీ సాయంతో రూ.2.25కోట్లతో నిర్మించిన కేజీబీవీ పాఠశాలను ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం పెద్దదేవులపల్లి గ్రామపంచాయతీ అవాస గ్రామం నర్లకంటిగూడెంలో రూ.29 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేసి అభివృద్ధి సాధించాలన్నారు. అరొకర వసతులతో ఇన్ని రోజులు ఇబ్బందులు పడ్డ బాలికలకు కొత్త భవనం ఏర్పాటు చేసిన రెడ్డీస్ ల్యాబ్‌ను అభినందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని నడిపించేది విద్య మాత్రమేనన్నారు. ప్రపంచమంతా టెక్నాలజీతో కుగ్రామంగా మారిందని తాను చదువుకునే రోజుల్లో 90శాతం పురుషులు ఉంటే కేవలం పదిశాతం మాత్రమే మహిళలు ఉండేవారని, ఇప్పుడు ప్రభుత్వాలు చదువుకోసం మహిళల సంరక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు తీసుకొచ్చాయన్నారు. కేజీబీవీలో చదివే పిల్లలు కోసం పాఠశాలను ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయమని, కళాశాల ఏర్పాటుకు రెడ్డీస్ ల్యాబ్ వారు పైన ఇంకో అంతస్తు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ల్యాబ్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డిని కోరారు. కార్యక్రమాల్లో స్థానిక ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్, తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ సత్యప్రభ, ఎం ఈఓ బాలాజీనాయక్, సైట్ హెడ్ కృష్ణారావు, కరెంట్ డీఈ ఎ.వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ టి.చంద్రమోహన్, అసిస్టెంట్ ఇంజినీర్ కె.రవీందర్‌రెడ్డి, ఎ.రవీందర్‌రెడ్డి, కేజీబీవీ ప్రత్యేకాధికారి ఎ.విజయలక్ష్మి, ఎంపీటీసీలు అవిరెండ్ల మట్టయ్య, అంబటి రాము, ముడిమళ్ల బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మట్టయ్య, కసిరెడ్డి నరేశ్, శ్రవణ్ పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

గుర్రంపోడ్ :మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో 43 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, నాయబ్ తాసీల్దార్ ఫరీదుద్దిన్, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం : ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నందికొండ, మార్చి 4 : క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమని, ఓడిన వారు గెలుపు కోసం ప్రయత్నించాలని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు. నందికొండ హిల్‌కాలనీ బీసీ గురుకుల మైదానంలో నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడ్రోజులుగా నిర్వహిస్తున్న కుందూరి జానారెడ్డి చాలెంజర్ ట్రోఫీ రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ క్రీడలను సోమవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు యువతను చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. ఈ పోటీల్లో 33 జిల్లాలకు చెందిన జట్లు పాల్గొనగా, సోమవారం సెమీఫైనల్‌లో నల్లగొండ,సూర్యాపేట జట్లు తలపడగా ఫైనల్‌కు జట్లు చేరుకున్నాయి. విజేతగా నల్లగొండ జట్టు నిలిచింది. కార్యక్రమంలో కబడ్డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్తయ్య, జిల్లా అధ్యక్షుడు భూలోకరావు, ఏడుకొండలు, వెంకటరత్నం, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

మాల్, మార్చి 4: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని సాగర్–హైదరాబాద్ రోడ్డులో సోమవారం జరిగింది. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. చింతపల్లి మండలం కురంపల్లి గ్రామానికి చెందిన సమ్మిడి పాండురం గారెడ్డి (68) హైదరాబాద్‌కు బులెట్ వాహనంపై వెళ్లి సోమవారం ఉదయం తిరుగి బయల్దేరాడు. ఈక్రమంలో మదనపురం స్టేజీ సమీపంలోకి రాగానే మల్లేపల్లి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న డీసీఎం ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయాలు కావడంతో పాండురంగారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య విజితరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు దరలించారు.

ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొని ఒకరు..

నార్కట్‌పల్లి : ట్రాక్టర్‌ను బైక్ వెనుక నుంచి ఢీ కొనడంతో వ్యక్తి మృతి చెందాడు ఘటన మండలంలోని గోపలాయపల్లి స్టేజీ వద్ద సోమవారం జరిగింది. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గుంతపల్లి గ్రామానికి చెందిన గుండ్ల ఉమేశ్, భార్య మమతతో కలిసి బైక్‌పై స్వగ్రామం నుండి హైదరాబాద్‌కు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ముందు వెళ్తున్న ట్రాక్టర్ సడన్‌గా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి బైక్ అతి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఉమేశ్(30)కు తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక కామినేని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మమతకు స్వల్ప గాయాలయ్యాయి. మమత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

చందంపేట(దేవరకొండ), మార్చి 4 : అక్రమంగా తరలిస్తున్న 26 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని దేవరకొండ పట్టణ శివారులో కుంకుడు చెట్టు వద్ద సివిల్ సప్లయ్ డీటీసీఎస్ హనుమంత్ శ్రీనివాస్‌గౌడ్ పట్టుకొని వాహనాన్ని పోలీసులకు అప్పగించారు. ఆదివారం రాత్రి బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు వాహన తనిఖీలు చేపట్టగా బొల్లెరోలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. దేవరకొండ మండలం తూర్పుపల్లికి చెందిన పాత్లావత్ శ్రీనుదిగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే దేవరకొండ డీటీసీఎస్ సెల్.98488 49126కు సమాచారం ఇవ్వాలని కోరారు.

వాడపల్లిలో 90 క్వింటాళ్లు

దామరచర్ల : నల్లగొండ నుంచి ఆంధ్రాలోని పిడుగురాళ్లకు అక్రమంగా తరలిస్తున్న 90 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు వాడపల్లి ఎస్ఐ రవి తెలిపారు. వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా డీసీఎంలో బియ్యం లభించినట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

చిట్యాల, మార్చి 4: మండలంలోని చిన్నకాపర్తి జడ్పీహెచ్ఎస్ ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ సోమవారం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదానాయక్, ఉపాధ్యాయులు బాలయ్య, నయీమొద్దీన్, అప్రోప్, వనిత, శ్రీలత, సంస్థ సభ్యులు ఎల్లాచారి, లింగస్వామి, అర్జున్, రాజు, లెనిన్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మాడ్గులపల్లి, మార్చి 4: మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధులు రూ.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను జడ్పీటీసీ పుల్లెంల సైదులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆరూరి నరేశ్, కట్టా సిద్ధార్థరెడ్డి, నర్సింహ, పింగళ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి

● నార్కట్‌పల్లి ఎంపీపీ నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి మార్చి 4: వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఇన్‌చార్జి అధికారులు, కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నందున ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని, మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. అలాగే పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ ఉమేశ్, తాసీల్దార్ వెంకటేశ్వర రావు, ఇన్‌చార్జి అధికారులు పాల్గొన్నారు.

పరీక్షలంటే ఆందోళన వద్దు : ఏఎస్‌డబ్ల్యూఓ

అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ స్వామి

నార్కట్‌పల్లి, మార్చి 4 : పరీక్షలంటే విద్యార్థులు ఆందోళన చెందకుండా మానసికంగా సిద్ధం కావాలని ఏఎస్‌డబ్ల్యూఓ స్వామి సూచించారు. మండలంలోని బ్రాహ్మణవెల్లెంల ఎస్సీ బాలికల వసతి గృహంలో సోమవారం 10వ తరగతి విద్యార్థులు ప్రోత్సాహించేందుకు ప్రేరణ తరగతుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశ్నలు ప్రశాంతంగా చదివి వాటిని అర్థం చేసుకొని అందుకు అనుగుణంగా జవాబులు రాయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓ సౌజన్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, గోపమ్మ, మల్లమ్మ, లలిత పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత.. నిందితుడి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ సైదాబాబు

చిట్యాల, మార్చి : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఓ యువకుడి వద్ద గంజాయి లభించినట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు. ఈ నెల 3న పెద్దకాపర్తి గ్రామానికి చెందిన రాపోలు రాజు వద్ద గంజాయి ఉన్నదని సమాచారం మేరకు ఆయనను పట్టుకోగా 60 గ్రాముల గంజాయి లభించినట్లు, రాజుపై 2022లో ఛత్తీస్‌గడ్‌లోని సుకుమా జిల్లాలో గంజాయి కేసు నమోదైనట్లు ఆయన వివరించారు. ఆయనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు చెప్పారు

క్రైస్తవులపై దాడికి నిరసనగా శాంతి ర్యాలీ

నల్లగొండ శాంతి ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

నల్లగొండ రూరల్, మార్చి 4: దేశంలో పలు ప్రాంతాల్లో క్రైస్తవులపై దాడులకు నిరసనగా సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో క్రిస్టియన్ యూత్ అధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్రైస్తవులు మాట్లాడుతూ క్రైస్తవులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రేఖల భద్రాద్రి అశోక్ సుందర్, మేడి లక్ష్మయ్య, దున్న ప్రేమ్, దుబ్బా ప్రేమ్ కుమార్, రోయ్య కిరణ్, టి.ప్రవీణ్, ప్రదీప్, ఫాస్టర్లు మోసెస్,క్రిస్టోఫర్, పాల్గొన్నారు.

శంభులింగేశ్వర ఆలయ చైర్మన్‌గా నర్సింహ

చిట్యాల, మార్చి 4 : మండలంలోని వెలిమినేడు గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా అరూరి నర్సింహను నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నర్సింహతోపాటు జంజిరాల మల్లయ్య, కొరగోన చంద్రకళ, సుర్కంటి పద్మారెడ్డి, దొండ యాదయ్యను సభ్యులుగా నియమించారు.

వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

● మున్సిపల్ సమావేశంలో చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, ఫిబ్రవరి 4 : వేసవి కాలం ప్రారంభమైనందున నల్లగొండలో ప్రజలు నీటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణ మున్సిపల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు పట్టణ ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. అవసరం ఉన్నంత వరకే నీటిని వినియోగించాలని లేకుండా నల్లాలు కట్టివేయాలన్నారు. అలాగే నల్లగొండలో రూ. 18 కోట్ల నల్లా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వసూలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడక్కడన్న అక్రమ కనెక్షన్లను తొలగించాలని లేకుండా రెగ్యులర్ చేయాలని, డబుల్ ఉన్న బిల్లులను తొలగించాలని ఆదేశించారు. దీనికి కౌన్సిలర్లు సహకరించాలన్నారు. నల్లగొండ పట్టణంలోని అసంపూర్తిగాన్న వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతోపాటు వీలిన గ్రామాల్లో నూరు శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతామని స్పష్టం చేశారు. నల్లగొండ పట్టణంలో జరిగిన అభివృద్ధి పనుల్లో పలు అక్రమాలు జరిగాయని కౌన్సిలర్లు సభ దృష్టికి తీసుకవచ్చారని వాటిపై కలెక్టర్, మంత్రి ఆదేశాల ప్రకారంగా విజిలెన్స్ చేత విచారణ చేయిస్తానని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, ఫ్లోర్ లీడర్లు అభిమన్యు శ్రీనివాస్, బండారు ప్రసాద్, కౌన్సిలర్లు పిల్లి రామరాజు, యామ కవితారాణీదయాకర్, మాదగోని భవానీగణేశ్, ఫర్జనా ఫర్వత్ ఇబ్రహీం, అలకుంట్ల రాజేశ్వరీమోహన్‌బాబు, ఖయ్యూంబేగ్, బోయినపల్లి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు కొండూరు సత్యనారాయణ, జమాల్‌ఖాద్రి పాల్గొన్నారు.

నాడు తీర్మానాలు.. నేడు అవినీతి అంటూ ఉపన్యాసాలు

ఓడలో ఉన్నంత సేపు ఓడ మల్లయ్య...ఓడ దిగినాక బోడ మల్లయ్య అన్న చందంగా మారింది నల్లగొండ మున్సిపల్ కౌన్సిలర్ల పరిస్థితి. నాలుగేండ్ల క్రితం కౌన్సిలర్లుగా ఎన్నికైన వీరే నేటికీ పాలకవర్గం సభ్యులుగా కొనసాగుతున్నారు. మున్సిపల్ పరిధిలో జరిగిన ప్రతి అభివృద్ధి పనిలో వీరంతా భాగస్వాములే. నల్లగొండ సుందరీకరణకు సుమారు రూ.1,350 కోట్లు అనాటి సీఎం కేసీఆర్ కేటాయించారు. ఆ నిధులను కేటాయింపులు చేయడంతోపాటు ప్రతి పని కేటాయించేందుకు చేసిన ప్రతి ఎజెండా తీర్మానంలోనూ వీరంతా పాలుపంచుకున్నవారే..అయితే నాడు నల్లగొండ పట్టణం అద్భుతమని..చెప్పిన వారే ఈరోజు అవినీతి కంపు అంటూ కౌన్సిల్‌లో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడంపై ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా పట్టణ ప్రగతిలోనూ అవినీతి జరిగిందని చెప్పడంపై హాస్యాస్పదంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. ఎందుకంటే ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో సభలు పెట్టి ప్రజల సమక్షంలో తీర్మాణాలు చేశారు. గడిచిన నాలుగేళ్లలో పట్టణంలో జరిగిన ప్రతి విషయంలోనూ భాగస్వాములైన వీరు ఇప్పుడు గురివింద గింజలా తన నలుపు తెలువదు అన్నట్లుగా ప్రవర్తించడం గమనార్హం.

ఘనంగా గంగమ్మదేవమ్మజాతర

గంగదేవమ్మ జాతరలో పాల్గొన్న నల్లమోతు సిద్ధార్థ

మాడ్గులపల్లి, మార్చి 4: మండలంలోని ఇసుకబావిగూడెం, తోపుచర్ల గ్రామాల శివారులో కొలువైన గంగా దేవమ్మ తల్లి జాతర యాదవులు సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, ఎంపీటీసీ కనకారెడ్డి, అంజిరెడ్డి, సీతారాంరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, వల్లపు వీరన్న, వెంకన్న, సతీశ్, శ్రీను, చంటి సురేశ్, యాదయ్య, అమృతారెడ్డి, సోములు, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

బంగారు గొలుసును మహిళకు అందిస్తున్న ఎస్ఐ హరిబాబు.

అడవిదేవులపల్లి, మార్చి 4: ఆటోలో గొలుసు మరిచిపోయిన ప్రయాణికురాలికి పోలీసుల సమక్షంలో ఆమెకు అందచేసి నిజాయితీ చాటుకున్నాడు ఆటో డ్రైవర్. వివరాల ప్రకారం పెద్దవూర గ్రామానికి చెందిన రమావత్ లక్ష్మి ఫిబ్రవరి 25న అడవిదేవులపల్లి మండలం లావుడితండాలో ఓ శుభకార్యానికి హాజరై అనంతరం ఏకుల మహేశ్ ఆటోలో ఎక్కి మిర్యాలగూడ మండలం తుంగపాడులో దిగారు. ఈ క్రమంలో లక్ష్మి తన తులంన్నర నల్లపూసల బంగారు గొలుసును ఆటోలో మరిచపోయింది. సీట్లను సరిచేసుకుంటున్న క్రమంలో మహేశ్‌కు గొలుసు లభించింది. వివరాలను వాట్సాప్ గ్రూప్‌లో పెట్టి నేరుగ